



కీర్తనలు


భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

భజన కీర్తనలు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018448

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in




అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

భజనకీర్తనలు

ఇవి

శ్రీనివాసుల శివకామసుందరిచే

వ్రాయఁబడి

ప్రముఖాంగ ప్రకాశరావుగారిచే

లేఖకప్రమాదాదిదోషంబులు లేకుండ

సరిచూడఁబడి

వ శ్రీకామముద్రాక్షరశాలయందు

ముద్రించి

ప్రచురింపఁబడినది.

పీఠిక

సోదరసోదరీమణులకు విజ్ఞప్తి.

నేను నిరంతరము పురాణపుణ్యకథాశ్రవణమందు మిగులఁ గుతూహల మొందుచుండెడిదానను. ఎక్కడను బురాణశ్రవణభాగ్యము లభింపని సమయములలో నాశక్తికొలంది శ్రీరామనామములఁ బఠించుకొనుచు నొకప్పుడా పావననామముల వ్రాసికొనుచుఁ గాలక్షేప మొనర్చుకొనుచుండుదును. ఇట్లుండ నొకప్పుడు భగవంతునిగూర్చి కొన్నికీర్తనలు పాటలు వ్రాయవలయునని యొక యూహజనించి నాకించిజ్జ్ఞతనైన నగణింపక నాసంకల్పమునకుం దోడు శ్రీరాముఁడే కలఁడని యూహ భక్తిచే వెంటనే పాటల వ్రాయఁ బ్రారంభించి భగవత్కటాక్షమునఁ గొలఁదిదినములలోనే యీచిన్నపొత్తము ముగింపఁ గలిగితి. పరమేశ్వరుఁడు నా[illegible] [illegible] [illegible] జేయుం గాఁగ దాయనుగ్రహమునుచే [illegible] వలయునను నా కుతూహలమునకుఁ దోడు నాసోదరసోదరీమణులు నాకిచ్చినప్రోత్సాహమున గ్రంథము [illegible] [illegible] దోషములు న్నను బరమేశ్వరుఁడు [illegible] [illegible] [illegible] గాఁ [illegible]గదా. గ్రంథరచనకిదే ప్రథమప్రయత్నమగుటచేఁ గలిగినదోషములు నన్నొక మూఢురాలినిగాఁ దలఁచి దిద్దుకొనఁ జదువరు లనుగ్రహింతురుగాత.

గుంటూరు }
అరండల్ పేట }

ఇట్లు, విధేయురాలు
శ్రీనివాసుల శివకామసుందరి.

శ్రీరస్తు.

భజనకీర్తనలు.

క॥ కవులకు గణనాధునకుఁ
భవునకు పార్వతికి సిరికిఁ వైకుంఠునకున్
గిరిజానీక జ్యేష్ఠున
కవిరళముగ శారదాంబ కంజలిజేతున్॥

1 శంకరాభరణము - ఏకతాళము

శ్రీరమేశనిన్ను - చేరివేఁడెద
పరా పారవార - ధీరామారాకార, శూర॥ శ్రీ॥

1 సన్నుతించెదనా - పన్నరక్షక
నిన్నువినావేరే - యన్యులనువేడ లేర॥ శ్రీ॥

2 జయకరా, సర్వేశ - దయనుగావరా
భయవిదూర నిజ - భక్తపరిపాల శీల॥ శ్రీ॥

3 ధరణిభద్రగిరి - ధామరాఘవా
సరసిజాసనాది - సన్నుతా, ప్రదాత, నేత॥ శ్రీ॥

2 ఫరజురాగం-ఏక॥ ["ఇన్నాళ్ల వలెగాదే" వలె]

విన్నపమాలింపుమా - పన్నగశయనప్రసన్న వరదనా॥వి॥

1 జాతినాతినిఁ జేసి - ఖ్యాతివహించిన
పీతాంబరధర - ప్రీతితో వేడితి॥ విన్న॥

2 మేల్మిగానీ - బాలికవలెనన్ను
బాలనసేయుమ - శ్రీలలనేశనా॥ వి॥

3 అండజవాహావే - దండరక్షకనీ
యండఁ జేరితిని - ఆదరింపుముదయ॥ వి॥

3 సురట-రూపకం.

["భజనపరులకేల" వలె]

దండపాణిభయములేని - దారిజూపుమీ
నిండువేడ్క నిన్నుఁగొలుచుచుండుభక్తులంఁగఁజేర్చి॥దం॥

1 అండచరాచరములకునుఁ నాదిమూలమైనఘనుడా
పుండరీకమునను నిల్పి - పూజఁజేసెద
నిండుకరుణతో దయచూపు - నీరజాక్షప్రోపుమంటి
నండఁజేరవేడుకొంటి - నాదరింపసమయమంటి॥ దం॥

4 నాగవరాళి-ఆది.

("నగుమోముగనలేని" వలె)

కరుణించిననుబ్రోవఁ - దరుణమిదేరా
సురలోకవంద్య - వేగమె॥ కరు॥

1 కరిచర్మాంబరమిత్ర - కమనీయగాత్ర
నెఱనమ్మితినీ-చరణాంబుజములఁ-బరమప్రీతిని॥ క॥
2 వరమిచ్చు - దారవీవని - మురియుచునున్నారా
పరిపాలించుటనీకు - మఱపాయోభూపా ॥
ధరలోనీ, సరిదైవముగలదా - ఇదిబిరుదా
శరణాగతవ, త్సలుఁడవునీవిఁకఁ గాదా
దయరాదా, రఘువర॥ కరు॥

5 తోడి-ఆది.

("కడ తేరరాదామనసా" వలె)

కరుణింపరా,రా, రాఘవా
1 మొఱవినివేగ - దరిఁజేర్చరాదా
ధరనుత మనో - హరరాకుమార॥ క॥
2 శరదిందుశే - ఖరమిత్రనీ చరణంబులే - శరణమనుచు
నెఱనమ్మినారా- నీరదశరీర వరభద్రశైల
వాసరామచంద్ర॥ క॥

6 యమునాకళ్యాణి-రూపకము.

("గానమొసఁగరాదా" వలె)
ఏలనాతోవాదు- నీలమేఘశ్యామ, రామ॥ ఏ॥
కాలహరణమేలనన్ను - పాలించుమొఱాలించు॥ ఏ॥
1 సురలునిశాచరులుకూడి- సురుచిరముగ జలధిచిలువ

గిరిభారమోర్వలేక - ధరాధరమునీటఁగ్రుంగ
గిరిమోచి - ధరగాచిన - గీర్వాణవంద్యనిను
పరిపరివిధముల వేడినఁ - బలుకవేమిపరమపురుష॥ ఏ॥

7 గౌరీమనోహరి॥ త్రిశ్ర॥ రూపకం॥

నగుమోముజూపవే - సుగుణభూషణనీదు॥ నగు॥
పగదాన నానేను - ఖగరాజవాహనా ॥నగు॥

1 మందమతినని నన్ను - మఱవకుము దేవ ము
కుంద నీచరణార - విందములె గతియంటి
మందరోద్ధారకా - మొందుదాగితివయ్య
కందర్ప శతకోటి - కాంతిలావణ్యనీ ॥న॥

2 నిగమంబులను నాల్గు - మొగములను బఠియింప
జగదీశ నిన్గనన - శక్తుఁడాయెను నలువ
అగణితాధారుఁడవు - ఆనందమయుఁడనీ
మగువతోడుత వచ్చి - మన్నించి యిఁకనైన ॥న॥

8 దర్బారు-అది.

("నారదనాధ" వలె).

ఎంతనివేఁడుదురాఁ ఇఁకనైననాఁచింతఁదీర్చవేరా

1 అంతరంగమున - నతిభక్తినినిను. [తడవేలా॥ ఎం॥
చింతఁజేసినఁ - బంతముఁబూనెదో॥ ఎం॥

2 జలచరమ్ముచేఁజిక్కి-పడినసామజముగావలేదా

అలసుగ్రీవుని చెలిమిఁజేసి - యవనిజఁగనలేదా
ఖలుఁడగురావణుతమ్ముఁడు - శరణనభయము
[మ్మీన్వలేదా
ఇలలోనీసరి యెవ్వరులేరని - పలుమరు వేఁడినఁ
బలుకవునాతో॥ ఎం॥

9 కీరవాణి-రూపకము.

("వరములొసగి" వలె)

సిరులొసఁగెడి శ్రీరాముని - సేవింతమురారమ్మ
1 పరమాత్ముని - చరణములకు-భక్తితోనమస్కరించి॥సి॥
2 నీరజదళనేత్రునినవ - మారకోటితేజుని॥ సి॥
వారిధిగంభీరుని న - పారకరుణాపూర్ణుని
కోరికొలుచువారికెల్లఁ - గోర్కెలొసఁగుధీరుని
గారవములుమీరమదిఁగోరుఁడి- కోదండధరుని ॥సి॥

10 ఖరహరప్రియ- ఆది

("నాటిమాటమరచితివో" వలె).

పల్లవి - వామీఁద- దయరాదా- శ్రీరాఘవేంద్ర॥ ప॥
1 సాటివారిలోనన్ను - చౌకసేయకుమని
మాటిమాటికినీతో - మనవిఁజేసుకొంటి॥ ప॥

2 దాసరక్షకుఁడవని - యాసతోఁ గొలచితి
మోసముచేయకు వాసవవందిత॥ ఏ॥

3 అపరాధిననినన్ను - ఆదరించుటమాని,
కృపజూడకున్నావు - తపనాత్మజార్చిత॥ ఏ॥

4 పరమభక్తితోనిన్ను - బరిపరివిధముల
మరిమరి వేఁడఁగ - మఱచితివ్రానన్ను॥ ఏ॥

11 ("బ్రోవవమ్మ" వలె)

రామనన్నుబ్రో - వఁగరాదా -, లోకాభి ॥ రా॥
తామసించ మేరా - దశరథబాలా ॥ రా॥

1 దరిఁజేర్చుదైవమునీవని - సిరతముధ్యానించుచుంటిని
పరమాత్మనీపద - సరసిజములఁగొల్చ
వరమిచ్చిరక్షింపవే - మఱవకవేఁగ ॥ రా॥

2 నీలవర్ణనీదాసులలోఁ జేర్చి - తాలిమితోఁగృపఁజూడవె
ఏలయోచనయిఁక - జాలముసేయకు
ఫాలలోచనమిత్ర - పరమపవిత్ర॥ రా॥

12. కేదార-రూపకము. ["సమయమిదే" వలె]

ఎంతనినే విన్నవింతురా - శ్రీరామచంద్ర॥ ఎం॥

1 అంతరాత్మనీమహిమను - నుంతైననెఱుఁగనైతి
చెంతఁజేర్తువనుచునుంటి
పంతమునామీఁదభక్త - చింతామణిదంతివరద॥ ఎం॥

2 రావుసేయమేరకాదు - రేపుమాపుజరుపరాదు
ప్రాపునీవె, వేరేలేదు
కోపముసేయకనాపరి - తాపముఁబాపుము శ్రీపతి॥ ఎం॥
3 వేలకొలఁదిసుజనులకు - మేలివరములొసఁగలేదా
జాలమేలచేసెదవుఁ
తాలిమితోఁగృపచూడవ - దేలా కరుణాలవాల॥ ఎం॥

13 నాథనామక్రియ - త్రిపుట.

వినరాదా నామనవి - ఇనవంశోద్భవ, రామా॥ వి॥
నెనరుంచి, నామీఁదఁ - ననుమానములుమాని॥
1 చిన్నబాలుఁడుధృవుఁడు - శీతాతపములనకఁ
సన్నుతించఁగసుప్ర - సన్నతనీలేదా॥ వి॥
2 నేలుదైవమనుచు - చాలఁగఁగొలిచితి
నీలవర్ణుఁడనన్ను - పాలింపుమిఁకనైన॥ వి॥
3 వాసిగభద్రాద్రి - వాసమైవెలసిన
శ్రీసదాశివమిత్ర - సీతాతోఁజనుదెంచి॥ వి॥

14 కమాచ్-ఆది. ["సారసనమముఖపరమ" వలె]

రామునిభజియింపవేమనసా॥ఘననీలమేఘశ్యాముని॥భ॥
1 సామగానలోలుని శుభశీలును

[ప్రేమమీఱవందనములొనర్చుచు॥ రాము॥

2 కోటిసూర్యులనుమించినరత్నకి- రీటముగలవాని
శ్వేటముత్యపుసరులను నురమున - శోభిగఁగలవాని
హాటకమణిమయ - సింహాసనమున
సాటిలేనికొలువమరినసీతా॥ రాము॥

3 సురకిన్నరకింపురుషులుమేలని
విరులటుచల్లఁగను - వరనారదముని వీణాగానము
మురియుచుఁజేయఁగను - పురజనులందఱు-హర్షము
పరిపరివిధముల - బహుపరాకనగ॥ రా॥ [మీఱఁగ

15 కమాచ్-ఆది.

ఏలా, దయరాదు- రఘురామాచలమేలరా ననుగావ
1 ఘోరభవాభవ - వార్థిమున్గి [రాయిఁక॥ నే॥
దారితెలియనైతిరామా - మంచిదారితెలియనైతి॥ రా॥
బిరా, నరా, పరా, త్వరా॥ నన్నే॥
2 ఆసవలలోఁజిక్కితి - మోసగాండ్రకుఁదక్కితి
ఈశాయిదేమొక్కితి - జగ - దీశానీకేమొక్కితి.
అసమానకృపచేనా - దెసఁజూడుమీ॥ నన్నే॥

16 తోడి-రూపకము.

వెఱవకుమని వేగ రావుగా శ్రీరామచంద్ర॥ వె॥
మఱుగుజొచ్చి వేడుకొన్న - కరుగ దేమినీమనసు॥ వె॥

1 పరననుచును - దలంచినావొ । సురవందితచరణా॥
కరినేలినావనివిని - శరణాగతనై కొలిచితి
కరుణింపరావదేమి - పరమదయాళుతమీరగ
వరభద్రాచలవాసా - నిరతమునినునెఱనమ్మితి॥ వె॥

17 బిళహరి-ఆది

మోసవినవేమి - మురహరశౌరి నా॥ మొ॥
పరులనే వేడను - ఫణిరాజశయననా॥ మొ॥

1 నిన్ను వేడుచుంటి - నన్నుబ్రోవుమంటి
గన్నతండ్రివంటి - గనులజూడమంటి నా॥ మొ॥

2 ఆపదుద్ధారక - పాపనివారక
మాపురేపనియనక - మన్నించిదయచే॥ మొ॥

18 శుద్ధసావేరి - చాపు.

కృపచూడు రఘురామచంద్ర
అపచారినైననా - నేరములమన్నించి॥ కృ॥

1 పారిజాతహార - వారిధిగంభీర
ఘోరకలుషహార - మారసుందరాకారా॥ కృ॥

2 వనజాక్షునినువేఁడు - దినమెసుదినమని
మనమునఁదలఁచినే - ననయమువేఁడితి॥ కృ॥

3 స్థిరముగభద్రాద్రి - పురముననెలకొన్న
కరుణాసాగరసీతా - వరభక్తమందార॥ కృ॥

19 ఎదుకులకాంభోది-ఆట. ["ఏమాటలాడిన" వలె]

వేమారుపిలిచిన - మోమైనఁజూపవు
ఏమయ్యా శ్రీరాఘవా॥
కామజనకనిన్ను - కామితమిమ్మని
ఏమైనఁనడిగితినా - ఇనవంశభూషణ॥ వే॥

1 తల్లిదండ్రియునాదు - దైవమునీవని యుల్లమందుఁనమ్మితి
ఫుల్లాబ్జనయనా - పురుహూతనుతబ్రోవ
వల్లకాదన్న నే - వదలిపెట్టనుసుమ్మ

2 పామరమతినని - పాలింపకున్నావా
భవబంధమెడలింపవా ॥
ప్రేమమిూరఁగనీదు - ప్రియభక్తులలోఁజేర్చి
తామసించకనన్ను - దయతోఁదరక్షించు॥

20 నాధనామక్రియ-ఆట.

శరణుశరణురామ - చంద్రదయానిధి ।
కరుణింపసమయమయ్యా ॥

1 పరిపూర్ణవిఖ్యాత - పావనసుచరిత
సరసిజభవనుత - సురమునిపూజిత ॥శ॥

2 భీతచిత్తనుసదా - పీతధైర్యారాల
సీతాపతిరామా - గతినీవయ్యా ॥శ॥
వాతాత్మజవినుత - భూతదయాపర
నాతప్పుమన్నించు - ననునీదరిఁ జేర్చు ॥శ॥

3 లంకేశుపురినియే - శాంకనయనఁగని
లెంకకరువలిపట్టి - జంకులేకనుదెల్ప ॥శ॥
పొంకముగాసేతు - వ్రనుదాటియరిగేటి
పంకజాననఁగొన్న - పట్టిభద్రరామా ॥శ॥

21 మోహన-ఆది.

చూడరె చెలులారా । మన
సూర్యకులాబ్ధిచంద్రుఁడౌరాముని ॥

1 వాడవాడఁగల - వనితలెల్ల । నీఁ
డేడులోకముల - నేలెడుస్వామిని ॥జూ॥

2 కనకాసనమందు - సీతా। కాంతతోఁగొలువుండ
సనకాదులుసం - భ్రమమునఁగొలువఁగ
గణికాచయములు - నసువుగనాడఁగ ॥చూ॥

3 రంగుగదశరథుఁడు - తనయుని। పొంగుచుఁగనుగొనఁగా
అంగనలెల్లఁజె - లంగుచుముదమున
మంగళములుపాడా ॥చూ॥

4 సోమునినోడించు - రాముని । మోముసుఁగనుగొనుడీఁ
ప్రేమమీరభూమిజనునొసఁగుటకు
ఏమితపముచేసెనో యీజనకుఁడు ॥చూ॥

---

22 ("హరిచరణాస్మరణామృతపావనం" వలె)

రారేరారే - రాములపూజకు
తేరేతేరే - దివ్యసుమంబులు ॥రా॥

1 సారసనేత్రుఁడు - నారదమిత్రుఁడు
కారుణ్యపాత్రుఁడు - కమలావరుఁడు
కోరినవారికిఁ - గోరికలొసఁగను
ధీరుఁడై వెలసెను - ధారుణీస్థలిని ॥రా॥

2 మల్లెలుమొల్లలు - మాలతిపూవులు
నల్లనికలువలు - నాగమల్లెలు
కొల్లలుగామన - మెల్లనుగూర్చి
ఫుల్లాబ్జాక్షునిఁ - బూజలుసేయఁగ ॥రా॥

23 ఖరహరప్రియ-ఆది.

("తరుణిరో సద్గురుని బాసి" వలె)

తరుణిరో శ్రీరాములఁగనుఁగొనఁదరమె యెవరికినీ ॥

1 విరిబోణులందఱుఁగోరి - వెఱువక మాటిమాటికి
మరునిఁగన్నగురుఁడితండని - శరణుచొత్తము ॥త॥

2 ఇందువదనలెల్లఁగూడి - సందడిగాఁబాటలుపాడుచు
సుందరరూపుని-ముందరనిలబడివందన మొనరుతము॥త॥

3 వాసిమీరభద్రాచలని - వాసుఁడైనదాసవరదుని
వాసుదేవరక్షించుమని - పలుమఱుఁగోరుదమె ॥త॥

24 ("కృష్ణకేశవా విష్ణుమాధవా" వలె)

1 రామరాఘవా - యో - రాక్షసాంతకా
కోమలాంగనాపైనింత - కోపమేలరా ॥రా॥

2 దీనరక్షకా - యో - దివ్యగుణమయా
భానువంశభూషరామ - భద్రభోవరా ॥రా॥

3 భద్రగిరివరా - యో - అద్రిజానుతా
క్షుద్రగుణగణాంతకా - సద్బుద్ధినేల్పరా ॥రా॥

25 ఆరభి-రూపకము.

కొనియాడితి నీమహిమల - ఇనవంశోద్భవరామా
ఘననీలమేఘశ్యామ - వనజదళాక్షా ॥కొ॥

1 నినునమ్మినదానఁగాన - ననుమానమేల బ్రోవ
మునుశబరికిమోక్షమొసఁగి - వినుతిఁగనినదొరవనినిన్ ॥కొ॥

2 కులసతినిర్ణిగొనిచనిన - ఖలునితమ్ముఁడనితలఁపక
నిలనేలుమనుచుఁదెల్పిన - బలుదాతవుకావా
సలలితమతినైనినునా - కులదైవమనితలఁచితి
పలుమాటలేలనన్ను - పాలించుముభక్తవరద ॥కొ॥

3 శరణాగతవత్సలనిను - మురిపెముతోఁబూజించితి
కరుణించిరావదేమి - పరివారముకొలువా
మొఱలిడుకాకాసురుఁగని - కరమునఁగాచిననీ
బిరుదెందుదాచితివో - వరభద్రాచలనిలయ ॥కొ॥

26 శహాన-అట.

("సుదతిరో సద్గురుః" వలె)

రారెపోదము భద్రా - చలనిలయముదరిసింపను

1 వారాశితనయాహృ - చ్చోరునిరణరంగ
ధీరునివరసుకు - మారునిఁబొడఁగన ॥రా॥
తండ్రివాక్యముకొఱకుఁ - దరుణితమ్మునిఁగూడి
దండకాటవికేగి -
చెండురక్కసులను - జెండుబెండాడిన
చండప్రతాపుని - జగదీశుఁబూజింప

గుండుమల్లెలుసన్నజాజులు - ఖండశర్కరకదళీఫలములు
నిండువేడుకతోడఁగొనికో - దండపాణిసముఖమునకు ॥

27 శహాన-ఆది.

కనుగొంటిని నేను - కారుణ్యనిధినీ
ఘనులుపూజించెడు - ఘననిభశ్యాముని ॥కను॥

1 అలనల్లకలువరే - కులచాయమేనిపై
చెలువమరినపసిఁడి - చేలఁగట్టినవాని
వెలలేనిభూషణా - వళులనుధరియించి
నళినాక్షితోఁగూడి - కొలువమరినవాని ॥కను॥

2 భక్తబృందములకు - బలువైభవముతో
భుక్తిముక్తులనిచ్చు - భూమిజాధిపుని
సత్యస్వరూపుని - సాకేతనిలయుని
నిత్యమంగళకరుని - నిగమాంతవేద్యుని ॥కను॥

28 ధన్యాసి-ఆట.

నెఱనమ్మిభజియించితి - శ్రీరాముల ॥

1 అరమరలేకను - అమరులుమునులెల్ల
శరణుఁజొచ్చెడియా - చరణారవిందముల ॥నెర॥

2 దశరథవరపుత్రునీ - తాటకహరునీ

అసమానశుభగాత్రుని
పశుపతిమిత్రుని - పరమపవిత్రుని
శశిరవినేత్రుని - సత్యచారిత్రుని ॥నెఱ॥

29 కాంభోది-అట.

ఓదాశరథీ - నీదాఁపుఁజేరితి - నాదరింపుము రామా ।
వాదేలనాతోను - ఆది కేశవ శౌరి
ఖేదనను చున్న - భేదము సేయకు ॥ఓ॥

1 ఉదరపోషణకునై - తుదలేనిసంసారో
దధిలోమునిఁగినేను - వ్యధఁజెందితినిగాని
మదనజనకనిన్ను - మదిలోనఁదలఁచుచు
వదలనిప్రేమతో - వర్ణింపుచుంటిని ॥ఓ॥

2 ఎన్నివిధములనే - సన్నుతించినఁగాని
మన్ననతోనాదు - మనవిఁగైకొనవే
తిన్ననినగవులఁ - దిలకించునీమోము
గన్నులఁజూపినా - కాంక్షలీడేర్పుమ ॥ఓ॥

30 బేహాగ్-ఏక.

["గారారఘునందన" వలె]

రక్షించు లక్ష్మీపతి - పక్షివాహనభూపతి వేగ ||ర||

1 అక్షయకరుణాక - టాక్షుఁడవని పెద్ద
దీక్షవహించిన న్ను - పేక్షించ మేరగాదు ||ర||

2 ఇక్ష్వాకులయమున - పెక్కుజన్మంబుల
సృక్కివేసారియే - దిక్కుఁగాననినన్ను ||ర||

3 వాసిగభద్రగిరి - వాసానేజేసిన
దోసముబాపికృపఁ - జేసివేవేగనన్ను ||ర||

31 నాటకురంజి-ఆట.

హరిహరిహరియని - మరువకఁదలఁచిన
నరజన్మమీాశేఁటునే - మనసా ||హ||
కరిగిరినిలయుని - పరిపరివిధముల
స్మరియించితరియించవే - మనసా ||హ||

1 ధనధాన్యములనెల్ల - దైవమనుచునెంచి
తనువునుబోషింపకే - మనసా

సనకాదిమహానులు - సన్నుతించినయట్టి
వనమాలినినమ్మవే - మనసా ॥హ॥

2 మోసవుచ్చెదుపే - రాసవలలోఁజిక్కి
గాసిఁజెందెదవేల - నేమనసా
వాసిగభద్రగి - రీశునిపదముల
భాసురముగఁగొల్వవే - మనసా ॥హ॥

32 బేగడ-ఆట.

("ధర్మసంవర్ధని మాయమ్మా" వలె)

రామనీదయ - రానిదేమయ్యా। దాసులనేల
తామసంబిఁకసేయఁ - దగదయ్యా

1 నీమహాత్వము నెఱుఁగలేనయ్యా
స్వామినీశుభనామమే - గతివేరలేదయ్యా। దిక్కెవ
రయ్యా ॥రా॥

2 కన్నతండ్రివినీ వెయనుకొంటి - సరివారిలోను
చిన్నతనముం జేయవలదంటి
మన్నవతో నామనవి - వినుమంటి। నామదినివేరే
అన్యదైవమువేఁడలేనంటి - శరణనియంటి ॥రా॥

3 దేవసేను - దీను రాలంటి । పావనుఁడనీపద
సేవయేకడ తేరుదోవంటి
భావమెఱిఁగి బ్రోవవలెనంటి - భువిభద్రగిరిని
వాసనీవేత్రోడుసిడంటి - నమ్మియుంటి ॥రా॥

33 సావేరి-ఆట.

కనుగొంటి శ్రీరాముల -ఁగన్నులారా ॥

1 కనకాసనంబునఁ - గాంతతోఁగొలువుండ
మును జేసినపుణ్య - మునఘనశ్యాముని ॥కను॥

2 భరతుఁడు లక్ష్మణుఁడుఁ - బరఁగశత్రుఘ్నుఁడు
కరములఛత్రచా - మరములుఁబట్టగఁ
కరువలితనయుండు - చరణాంబులనునొత్త
గురుబంధుమిత్రులు - కొమరొప్పదీవింప ॥కను॥

3 ఇంద్రాదులుగగన - మందుననునిలిచి ।
మందారకుసుమముల్ - మణిమణికురిపింప ।
గంధర్వకాంతలు - ఘనముగనాడఁగఁ ॥
గందర్పజనకుని - మందస్మితాననుని॥ కను ॥

34 యదుకులకాంభోజి-జంపె.

హెచ్చరికశ్రీరామ - హేపరంధామ
హేచ్చరికరఘురామ - హెసార్వభౌమ
పచ్చవిల్తునిగన్న - పరమాత్మరామ
అచ్యుతాశ్రీరమణ - అయోధ్యరామ ॥ హె॥

అచ్చముత్తెపుసరులు - అసియాడగాను
ముచ్చటగసురచయం - బులువీవగాను
హెచ్చునాద్యములు - నింగినిఁజెలంగఁగను
మెచ్చిసుమునివీణె - మీటిపాడఁగను ॥ హె॥

బింకమునలక్ష్మణుఁడు - బిరుదునుడువఁగను
అంకమునశ్రీలక్ష్మి - అమరియుండఁగను
పొంకమునభరతశ - త్రుఘ్నులరయఁగనిరు
వంకలనునిలచిచా - మరలువేయఁగను ॥ హె॥

35 లాలి,

1 లాలిశ్రీరఘురామ - లాలిగుణధామ
లాలిమేఘశ్యామ - లాలిరిపుభీమ ॥ లాలి॥

2 నిత్యమంగళరూప - నిగమాంత వేద్య
సత్యస్వరూపయో - సర్వజనవంద్య
ముక్తిదాయకజగ - న్మోహనాకారా
భక్తపరాధీన - పరమాత్మరామ ॥లాలి॥

3 కాలమేఘముబోలు - కాంతినెమ్మేన
లీలమీరంగపసిండి - చేలధరియించి
కాలరాక్షసబాధ - కడతేర్చిభద్ర
శైలముననిలచిన - జానకిరామ ॥లాలి॥

36 మంగళహారతి.

("నా మొరాలించవదేమి" వలె)

మంగళహారతిగైకొనుమాశు - భాంగరాఘవా ॥

1 ఫాలాక్షువిల్ద్రుంచి - భామినింగూడితివి
లీలమీరంగా ॥లీ॥లీ॥లీ॥లీ॥

2 దానవిచెండాడి - తపసియాగముగాచిన
మానవాగ్రణీ ॥మా॥మా॥మా॥మా॥

3 ఖరుండురావణత్రిశిర - గర్వంబులనణంచ
నరుండవైతివి ॥న॥న॥న॥న॥

4 భక్తులందఱంబ్రోవ - భద్రాచలని
వాసివైతివి ॥వా॥వా॥వా॥వా॥

యాలలు.

రామ రామయనుచు నీదు - నామస్మరణ జేయునాడు
బాములను బారదోలవా - శ్రీరామచంద్రా
కామితార్థమిచ్చి గావవా ॥రా॥

ఆపదుద్ధారక నీదు - ప్రాపుచేరి వేడుచుంటి
పాపములను పరిహరించవా - శ్రీరామచంద్రా
దాపు జేర్చి దయను గావవా ॥రా॥

వాసిమీర భద్రశైల - వాస దాసపోషక నా
దోసములను దోసి బ్రోవవా - శ్రీరామచంద్రా
శాశ్వతపదము నివ్వవా ॥రా॥

సంపూర్ణము.

